క్లుప్తంగా

బెంగళూరులో నేడు ఆత్మీయ భేటీ

బనశంకరి: ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయఢంకా మోగించడమే లక్ష్యంగా పార్టీ ఐటీ వింగ్ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఈ దిశగా అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డికి మద్దతుగా బెంగళూరులో నివాసం ఉండే రాయదుర్గం ప్రజలతో ఈనెల 20వ తేదీ శనివారం బెంగళూరులో ఐటీ వింగ్ ఆత్మీయ సమావేశం నిర్వహిస్తోంది. సుంకదకట్టెలో పీ అండ్ టీ లేఔట్‌లో మాగడి రోడ్డు శివనంది కన్వెన్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు సమావేశం ఆరంభమవుతుంది. ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని ఐటీ వింగ్ తెలిపింది. హాజయ్యే వారు ఈ లింక్‌లో https://-docs. googl. com/forms/d/e/1FAIpQLScSNUBRFOiOeQ6Yxaoqvcdnhxljey9oBLcqW5BT-UsBmt2Q4A/viewform లో రిజిస్టర్ చేసుకోవాలి. మరిన్ని వివరాలకు ముచ్చుమర్రి రాకేశ్‌రెడ్డి- 6302989417 , శరన్- 7893830381, రాజశేఖర్‌రెడ్డి- 9703518965లోసంప్రదించాలన్నారు.

పందికుంటలో టీడీపీకి షాక్



వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న విశ్వేశ్వరరెడ్డి

వజ్రకరూరు: పందికుంటలో టీడీపీకి గట్టిషాక్ తగిలింది. శుక్రవారం పీసీ ప్యాపిలిలో పందికుంటకు చెందిన టీడీపీ నాయకులు వడ్డే వెంకటరెడ్డి, వడ్డే రామాంజనేయులు, వడ్డే యుగంధర్, వడ్డే హనుమక్క, వడ్డే వెంకటమ్మ, వడ్డే వెంక టేశులు, వడ్డే సులోచన, వడ్డే సువర్ణమ్మ, వడ్డే స్వాతి, కావలి రామాంజనేయులు, కావలి సరస్వతి, పాళ్యం మునీంద్ర,మరో 30 మంది వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి విశ్వేశ్వర రెడ్డి పార్టీ కండువా కప్పి, ఆహ్వానించారు. పందికుంట సర్పంచు ఉమా మహేశ్వరి, ఎఫ్‌పీఓ చైర్మన్ అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రచార హోరు



బ్రాహ్మణపల్లి తండాలో ప్రచారం చేస్తున్న ప్రణయ్‌రెడ్డి

బొమ్మనహళ్: మాట తప్పని, మడమ తిప్పని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో మరోమారు ఆయన్ను సీఎంగా ఆశీర్వదించాలని పార్టీ రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ ప్రణయ్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని బ్రాహ్మణపల్లి, బ్రాహ్మణపల్లి తండా, రమనేపల్లి గ్రామాల్లో బైకుల ర్యాలీచేశారు. అనంతరం విజయ సంకల్పయాత్ర చేపట్టారు. రమనేపల్లి గ్రామ సర్పంచ్ రమేష్ గజమాలతో స్వాగతం పలికారు. ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో బ్రాహ్మణపల్లి, బ్రాహ్మణపల్లి తండా, రమనేపల్లి గ్రామాలకు తారు రోడ్డు నిర్మాణానికి హామీని నెరవేర్చిన తర్వాతనే ఓట్లు అడుగుతున్నామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటున్న తన తండ్రి విశ్వేశ్వరరెడ్డికి ఓట్లు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పయ్యావుల కేశవ్ ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ప్రజా సమస్యలను పట్టించుకోలేదన్నారు. ఎన్నికలొచ్చాయని ప్రజల్లో తిరుగుతున్నాడన్నారు. ఎంపీపీ పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, రాష్ట్ర నాయకులు త్రిలోక్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, వైస్ ఎంపీపీ రేఖమ్మ, ఎంపీటీసీ సురేష్, సహకార సంఘాల అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్, నాయకులు వెంకటరెడ్డి, తిమ్మారెడ్డి, గోపాల్ నాయక్, కమల నాయక్, రాజగోపాల్, రాజునాయక్, మారెప్ప, సన్నప్ప, బ్రాహ్మణపల్లి రామాంజనేయులు, రుద్రప్ప, తిమ్మప్ప, తిమ్మరాజు, బాట్ల ధనుంజయ, పి.ధనుంజ, మల్లి, నాగరాజు, నారాయణస్వామి, అనిల్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆస్తులు కాపాడుకోవడమే కేశవ్ లక్ష్యం



మాట్లాడుతున్న ఎన్నికల ఇన్‌చార్జ్ బెస్తరమణ

ఉరవకొండ: టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేశవ్ ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి, తాను సంపాదించుకున్న ఆస్తులు కాపాడుకోవడమే లక్ష్యంగా ఓటర్లను మభ్యపెడుతున్నట్లు కన్పిస్తోందని వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ బెస్త రమణ ఆరోపించారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు అశోక్, తేజోనాథ్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందులతో కలిసి ఎన్నికల ఇన్‌చార్జ్ రమణ మాట్లాడారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఎంతో నమ్మకంతో కేశవ్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. ఆయన హైదరాబాద్, విజయవాడలో ఉంటూ సొంత వ్యాపారాలు చూసుకుంటూ ప్రజలను విస్మరించారన్నారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లోనూ గెలవాలని ప్రలోభాలకు గురి చేస్తున్నాడన్నారు.కేశవ్‌కు ఈఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ట

బొమ్మనహళ్: గౌరసంద్రం మారెమ్మ ఆలయం వద్ద శుక్రవారం ధ్వజస్తంభ ప్రతిష్ట జరిగింది. స్వస్తి పుణ్యాహవాచనం, నవగ్రహ పూజ, గణపతి పూజ, వాస్తు హోమాలు, మహాబలి, పూర్ణాహుతి హోమాలు నిర్వహించారు.

మాటల మాంత్రికుడు కేశవ్‌ను నమ్మకండి

- 'ఇంటింటికీ మన విశ్వన్న'లో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి



వజ్రకరూరు మండలం రాగులపాడులో జరిగిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, తదితరులు



వజ్రకరూరు మండలం పీసీ చిన్న ప్యాపిలిలో స్వాగతం పలుకుతున్న అభిమానులు, నాయకులు

వజ్రకరూరు: ఎన్నికలొచ్చినప్పుడు మాత్రమే ఓట్లకోసం వచ్చే మాటల మాంత్రికుడు పయ్యావుల కేశవ్‌ను నమ్మొద్దండని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ప్రజలను అభ్యర్థించారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని పీసీ కొత్త కోట, పీసీ చిన్నప్యాపిలి, పీసీ పెద్దప్యాపిలి, పీసీ ప్యాపిలి తండా, రాగులపాడు గ్రామాల్లో 'ఇంటింటికీ మన విశ్వన్న'లో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా పీసీ కొత్తకోటకు చేరుకోగానే విశ్వేశ్వరరెడ్డికి స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పూల వర్షం కురిపించి, స్వాగతం పలికారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయంలో విశ్వేశ్వరరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

మీలో ఒకడిగా ఉన్న నన్ను గెలిపించండి ..

విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఓట్లతో గెలిచి, ఐదేళ్లపాటు ప్రజా సమస్యలు విస్మరించి, ఎన్నికలు వచ్చాయని మాయమాటలు చెప్పి మరోమారు వంచించడానికి పయ్యావుల కేశవ్ ప్రజల్లోకి వస్తున్నాడన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. నిత్యం మీలో ఒకడిగా ఉన్న తనను ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలవకపోయినా ఐదేళ్లపాటు ప్రజలు, రైతులు, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశానన్నారు. ఇంటి పట్టాలతోపాటు హంద్రీ నీవా ద్వారా నియోజకవర్గంలోని అన్ని చెరువులు, పొలాలకు నీరు అందించాలని పోరాటం కూడా చేశానన్నారు. అనంతరం రాగులపాడులో ప్రచారం చేశారు.

నామినేషన్ కార్యక్రమానికి తరలిరండి.. : ఉరవకొండ పట్టణంలో ఈనెల 22న జరగనున్న నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలిరావాలని విశ్వేశ్వరరెడ్డి కోరారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ సోదరుడు మల్లికార్జున, బీసీ విభాగం అధ్యక్షుడు సీపీ వీరన్న, మండల పార్టీ అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, రైతు విభాగం కార్యదర్శి వెంకటరెడ్డి, ఎంపీపీ రమావత్‌దేవి, వైస్ ఎంపీపీ సుంకమ్మ, సర్పంచులు జ్యోతిబాయి, శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచు రామాంజనేయులు, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రానాయక్, ప్యాపిలి కిష్టప్ప, ఎర్రి స్వామి, ప్యాపిలి రమేష్, ప్యాపిలి వీరా, భీమప్ప, రా మలింగ,రసూల్,సత్యనారాయణ, వలి,రామచంద్రారెడ్డి,క్రిష్టానాయక్,సుంక్యా నాయక్, విజయ్‌కుమార్‌నాయక్, దేశానాయక్,సీతమ్మ, వెంకటరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వీరాంజనేయులు, నరసింహారెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమ పాలన సాధ్యం

ఉరవకొండ: వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమ పాలన సాధ్యమవుతుందని, దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్ పెద్ద పీట వేశారని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక 1వ వార్డు బెస్తవీధి, అయ్యర్‌వీధి, ఉల్లిగడ్డ వీధి తదితర మైనార్టీ వార్డుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. పెనుకొండ బాబా ఫక్రుద్దీన్ జెండా కట్టవద్ద ప్రార్థనల అనంతరం ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మీరంబాషా, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, కోఆప్షన్ సభ్యులు పామిడి సలీం, పీఏసీఎస్ చైర్మెన్ వడ్లషేక్షావలి, జేసీఎస్ కన్వీనర్ ఆసీఫ్, మైనార్టీ నాయకులు అయ్యర్‌దాదు,టైలర్ శర్మాస్, బొంబాయి సేట్ మైనుద్దీన్, శిలార్ శర్మాస్, శిలార్ మగ్బుల్, పామిడి నూర్, వడ్లసలీం, రఫీక్, తాజుద్దీన్, అన్వర్, ఎంపీటీసీ వన్నూర్‌సాబ్, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త ఓబన్న, నాయకులు బసవరాజు, కొడిగి గోవిందులు పాల్గొన్నారు.

సుంకలమ్మ దేవికి విశ్వన్న పూజలు

విడపనకల్లు: మండల కేంద్రంలోని సుంకలమ్మ దేవి రథోత్సవంలో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. స్థానిక నాయకులు దేశాయ్ సిద్దార్థ, భరత్‌రెడ్డి, భీంరెడ్డి, సుంకన్నతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న, నాయకులు నాగరాజు, ఉలిగన్న, నల్ల సుంకన్న, గోవిందు, మహేశ్, మేకల రామాంజనేయులు, శీనాస్వామి, వీరేంద్ర, మంగలి హనుమంతు పాల్గొన్నారు.

నేడు 'ఇంటింటికీ విశ్వ'

ఉరవకొండ: స్థానిక 10 వార్డులో పరిధిలోని పాతస్టేట్ బ్యాంకు, వాటర్‌వర్క్స్ ఏరియాలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి శుక్రవారం తెలిపారు. ఉదయం 7 గంటలకు పార్కు ఆంజనేయస్వామి ఆలయం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభమవుతుందన్నారు.

విడపనకల్లు: పాలికిలో శనివారం సాయంత్రం 3 గంటలకు ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ×ఇంటింటికీ విశ్వన్న× కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ఈమేరకు మండల కన్వీనర్ బసన్న, జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, ఎంపీపీ కరణం పుష్పావతి ఓ ప్రకటనలో తెలిపారు.

రెండో రోజూ రెండు నామినేషన్లు



వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రంగయ్య తరఫున నామినేషన్ దాఖలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కళ్యాణదుర్గం: స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య తరఫున వైఎస్సార్‌సీపీ నాయకులు ఒక సెట్ నామినేషన్ శుక్రవారం దాఖలు చేశారు. పార్టీ నాయకుడు రేవన్న గౌడ్ ఎమ్మెల్యే అభ్యర్థి నామినేషన్‌ను ప్రతిపాదించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, అడ్వొకేట్ హనుమంతరెడ్డి, ఎన్నికల ఏజెంట్ అమానుల్లా నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ రాణీసుస్మితకు అందించారు. టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు తరఫున ఆ పార్టీ నాయకులు రామ్మోహన్ చౌదరి, అభ్యర్థి సోదరి రాధా మాధవి, న్యాయవాది విజయ్‌కుమార్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఇన్‌చార్జ్ డీఎస్పీ నరసింగప్ప ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

రెండో రోజు ఒకే నామినేషన్

రాయదుర్గం: నామినేషన్ల స్వీకరణలో భాగంగా రెండో రోజు శుక్రవారం కూడా ఒకే నామినేషన్ దాఖలైనట్లు ఆర్వో కరుణకుమారి తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా నాగరాజు నామినేషన్ దాఖలు చేశాడు. అర్బన్ సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసు భద్రత ఏర్పాటు చేశారు.

కాంగ్రెస్ అభ్యర్థి మధుసూదన్‌రెడ్డి నామినేషన్ దాఖలు

ఉరవకొండ: ఉరవకొండ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా వై.మధుసూదన్‌రెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ర్యాలీగా వచ్చి ఉరవకొండ తహసీల్దార్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్‌కు నామినేషన్ పత్రాలను అందించారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

- ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య



రాయలదొడ్డిలో రంగయ్యకు ఆపిల్ పండ్ల గజమాలతో స్వాగతం పలుకుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బ్రహ్మసముద్రం : త్వరలో జరగబోవు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య కోరారు. శుక్రవారం మండలంలోని కుర్లగుండ, తీటకల్లు, కొత్తిండ్లు, యనకల్లు, రాయలదొడ్డి, ముద్దలాపురం , కన్నేపల్లి, గుడిపల్లి, బుడిమేపల్లి, అజ్జయ్యదొడ్డి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో చేశారు. అనంతరం ప్రచారంలో తలారి రంగయ్య మాట్లాడుతూ జగనన్న చేసిన మేలు మరువకండి.. మంచి చేసిన ప్రభుత్వాన్ని మళ్లీ స్వాగతించాలని కోరారు. రాష్ట్రంలో మళ్లీ వచ్చేది వైఎస్సార్‌సీపీనేనని తెలిసి టీడీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని అన్నారు. టీడీపీ నేతలు చేస్తున్న కుట్రలను ప్రజలను గమనించాలన్నారు. పెత్తందార్లు ఒకవైపు జగనన్న ఒక్కడే ఒక వైపు ఉన్నారని, ప్రజలు జగనన్న పక్షాన నిలవాలని కోరారు.

సామాన్యులపై టీడీపీ అరాచకం..

ఎన్నికలు దగ్గర పడుతున్నాయని, నియోజకవర్గంలో టీడీపీ నేతలు కులాలు మధ్య చిచ్చు పెట్టడమే లక్ష్యంగా సామాన్యులపై దౌర్జన్యాలకు దిగుతున్నారని రంగయ్య అన్నారు. అలాంటి వారికి అధికారం కట్టబెడితే నియోజకవర్గంలో రోజుకో.. అరాచకం చూడాల్సి వస్తుందేమోనని అనిపిస్తుందని అన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటా.. వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, జెడ్పీటీసీ ప్రభావతి , ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు, మండల కన్వీనర్ బసవరాజు, సీనియర్ నాయకులు గంగాధరప్ప , దొణస్వామి, ఆంజనేయులు, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి అశోక్ రెడ్డి, మహిళా నాయకురాలు చందన శివాజీ , మండల రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఎర్రిస్వామి , నజీర్ , శివశంకర్ నాయక్ , వైస్ ఎంపీపీలు వెంకటేష్ నాయక్ , సునందమ్మ, సర్పంచ్‌లు కవితమ్మ, రామ్మోహన్ , గంగమ్మ, ఆదినారాయణ రెడ్డి, తలారి గోవిందప్ప, ఎంపీటీసీలు తిప్పేస్వామి, నరసింహులు, నాయకులు మంజునాథ, శంకరప్ప, రామకృష్ణ, రాము, మల్లేష్ , బాధపల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

కళ్యాణదుర్గం: టీడీపీ మూకల దాడిలో గాయపడిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య భరోసా కల్పించారు. అనంతపురం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్యకర్తలను గురువారం రాత్రి జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, పార్టీ నేతలు బోయ తిప్పేస్వామి, మాదినేని ఉమామహేశ్వర నాయుడుతో కలిసి పరామర్శించారు. కార్యకర్తల ఆరోగ్యపరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

బ్రహ్మసముద్రం: మండలంలోని తీటకల్లు గ్రామానికి చెందిన టీడీపీ మాజీ సర్పంచ్ రామాంజనేయులు, హనుమంతరాయుడు, మల్లేష్, మారెన్న , పవన్, రాము, చిన్నమారెన్న, రామాంజి కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, పార్టీ నేత ఉమా సమక్షంలో వారు పార్టీలోకి చేరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీపీ చంద్రశేఖర రెడ్డి, సర్పంచ్ కవితమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు శంకరప్ప, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నేడు తలారి రంగయ్య పర్యటన

శెట్టూరు: మండలంలో శనివారం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య పర్యటించనున్నట్లు జెడ్పీటీసీ మంజునాథ, కన్వీనర్ శివన్న, మాజీ మండల కన్వీనర్ సోమనాథరెడ్డి తెలిపారు. ఐదుకల్లు, మంగమ్మపల్లి, యాటకల్లు, చిన్నంపల్లి, బచ్చేహళ్లి, గొల్లలదొడ్డి, కేరేవు, ముద్దలాపురం, మాలేపల్లి, చెర్లోపల్లి, యర్రబోరేపల్లి, కంబాలపల్లి, లక్ష్మంపల్లి, మాకోడికి, మాకోడికి తాండ, కరిడిపల్లి, చింతర్లపల్లి గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఎన్నికల ప్రచారం రోడ్‌ షో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య



అనంతపురంలో కార్యకర్తలను పరామర్శిస్తున్న తలారి రంగయ్య

జగనన్నతోనే జనరంజక పాలన



ఎన్నికల ప్రచారంలో అభివాదం చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి

- ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం రూరల్: వైఎస్ జగనన్నతోనే జనరంజక పాలన సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మండలంలోని పల్లేపల్లి గ్రామంలో ఆయన రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున, మాజీ ఎంపీపీ నాగరాజరెడ్డి, మోహన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, బోర్ వెల్ నాగిరెడ్డితో కలిసి చైతన్య రథంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం మెట్టు మాట్లాడుతూ గతంలో మూడు దఫాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు.. ప్రజలు చెప్పుకోదగిన ఒక్క పథకమూ అమలు చేయలేదన్నారు. ఎన్నికలొచ్చాయని అపద్ధపు, అలవిగాని హామీలు ఇచ్చి మరోమారు ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారన్నారు. నవరత్నాల పేరుతో పథకాలు అమలు చేసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 99 శాతం హామీలు నెరవేర్చి రాజకీయానికే విలువలు నేర్పాడని గుర్తు చేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

110 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

మండలంలోని చదం, చద గొల్లలదొడ్డి గ్రామాలకు చెందిన 110 టీడీపీ కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ పాలనలో సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల వారికీ ప్రయోజనం చేకూరిందన్నారు. చంద్రబాబుకు ఏనాడూ పేదలకు మంచి చేయాలనే ఆలోచన రాలేదన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

టీడీపీకి ఓటు వేస్తే మళ్లీ కష్టాలే

బొమ్మనహళ్: టీడీపీకి ఓటు వేసి మళ్లీ కష్టాలు కొని తెచ్చుకోవద్దని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సతీమణి మెట్టు యశోదమ్మ ప్రజలను కోరారు. శుక్రవారం గోవిందవాడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు రెండుసార్లు ఓట్లేసి ఎమ్మెల్యేగా గోవిందరెడ్డిని, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఉషారాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు లోకేష్, ఎంసీహెచ్ రాజ్‌కుమార్, కందేపల్లి రమేష్, వన్నూరుస్వామి, తిప్పేస్వామి, జేబీ మల్లికార్జున, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: మండల కేంద్రంలోని 5,6 వార్డుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సోదరుడు తలారి కృష్ణ ఎన్నికల ప్రచారం చేశారు. జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, డాక్టర్ బొమ్మయ్య, ఎంపీటీసీ మీసేవ కుమార్, మైనార్టీ నాయకులు ఫయాజ్,దాదు, వార్డు మెంబర్లు కొడతల ప్రసాద్, రమేష్, పవన్, రాజు, బాగేపల్లి చంద్ర, బేల్దారి హనుమంతరాయుడు, అండేపల్లి రమేష్, గంగాధర్ పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్యను, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపాలిటీలోని 23,24 వార్డులో ప్రచారం చేశారు. ప్రచారంలో వైస్ చైర్మన్ జయం ఫణి, కౌన్సిలర్, పట్టణ జేసీఎస్ కన్వీనర్ అర్చన, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి షెక్షా, నాయకులు ఇటుకల నాగరాజు, రిజ్వాన, ప్రశాంత్, హుస్సేన్ పీరా, అస్లాం, కౌసర్, తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని కోనాపురం, బీటీపీ, కేపీ కుంట,కృష్ణాపురం గ్రామాల్లో మెట్టు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు భవాని, రామకృష్ణారెడ్డి, జయమ్మ, ఉమేష్‌రెడ్డి, రాజేష్, వన్నప్ప, కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, ఆర్టీ లక్ష్మీకాంతారెడ్డి, తాళ్లకెర వీరభద్రరెడ్డి, బీటీపీ గోవిందు, నారాయణరెడ్డి, ఎస్.వన్నూరుస్వామి, ఈశ్వర్‌రెడ్డి, ఏకాంతప్ప, గిరిరెడ్డి, కె.వన్నూరప్ప,లక్ష్మీరెడ్డి, షేక్షావలి, భీమరెడ్డి, తిప్పేస్వామి, కాటే వన్నూరుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు: మండలంలో శెట్టూరు, బచ్చేహళ్లి, చింతర్లపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి, నాయకులు తిప్పేస్వామి, రామకృష్ణ, ఎమ్మెఎస్ రాయుడు, చెవుల కిష్టప్ప, హరినాథ రెడ్డి, వీరాంజనేయులు, రామాంజనేయులు, ఆనంద్, గొల్ల నాగేంద్ర, వీరభద్ర, లింగప్ప, గోపి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనలో విభేదాలు

రాయదుర్గం: కణేకల్లులో టీడీపీ అధినేత చంద్రబాబు శుక్రవారం రాత్రి పర్యటించారు. బాబుతో పాటు ప్రచార రథంలోకి ముఖ్య నాయకులను ఎక్కించే విషయంపై నేతల మధ్య విభేదాలు వచ్చాయి. జాబితాలో పేరున్న వారే చంద్రబాబు వాహనం ఎక్కాలి..? ఇందులో ఎవరైనా సరే మినహాయింపు లేదు..ఈ మాట అభ్యర్థి కాలవ స్వయంగా చెప్పారు.. అంటూ టీడీపీ మండల నాయకుడు ఓవర్ యాక్షన్ చేశారు. దీన్ని అవమానంగా భావించిన ఓ ముఖ్య యువ నాయకుడు అలకబూని, కోపంతో రగలిపోయినట్లు తెలిసింది. కొందరు బుజ్జగించే ప్రయత్నం చేసినా ససేమీరా అంటూ వెనక్కి వచ్చేశారు. మొన్నటి దాకా రాయదుర్గం రాజకీయాలను శాశించిన కుటుంబం మాది. ప్రజల్లో ఎంతో బలమైన కేడర్ కలిగిన తమను వాహనం పైకి ఎక్కించకుండా అడ్డుకునే కుట్రలు చేయడం సరైంది కాదంటూ యువ నాయకుడు చురకలంటించారు. ఈ విషయం సర్వాత్రా చర్చకు దారితీసింది. అతడి వెంట ఉన్న కేడర్ కూడా అక్కడే తిరగబడినట్లు సమాచారం. మర్యాద లేని చోట ఉండడం తమ వల్ల కాదని, అందుకే అక్కడి నుంచి వచ్చేసినట్లు ఓ పాత్రికేయుడుతో తన బాధను పంచుకున్నాడు. దీనికి తోడు జిల్లాకు చెందిన ఓ మాజీ ప్రజాప్రతినిధికి మళ్లీ అలాంటి అవమానం జరిగింది. దీంతో ముఖ్య నాయకుడి వర్గీయులు మండిపడ్డారు. ఆందోళనకు ఉపక్రమించగా, ఓ నాయకుడు సర్దిచెప్పడంతో వెనుతిరిగినట్లు తెలిసింది. అధినేత చూసి స్వయానా పలకరించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. మొన్న నారా లోకేష్ పర్యటనలోనూ వేదికపైకి ఎక్కించే విషయంలో ఇలాంటి అవమానమే ఆ నేతకు ఎదురైంది. ఇలాంటి వ్యవహారాలతోనే పార్టీకి చాలా మంది సీనియర్లు ఇప్పటికే దూరమయ్యారనే చర్చ సాగుతోంది.

సంక్షిప్త సమాచారం

21న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

రాయదుర్గంటౌన్: 2024-25 సంవత్సరం ఏపీ మోడల్ స్కూల్స్‌లో ఆరో తరగతిలో ప్రవేశాలకు ఈనెల 21న పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఏపీ మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ తోట వెంకటేశులు తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు.

మంటల్లో పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

బొమ్మనహళ్: మండలంలోని గంగవరం వద్ద అరటితోటకు ఎగసిపడుతున్న మంటల్లో పడి దాసరి పవన్ అనే వ్యక్తి శుక్రవారం తీవ్రంగా గాయపడ్డాడు. బొమ్మనహళ్ స్టేషన్ ఎస్‌ఐ శివ తెలిపిన మేరకు.. నంద్యాల జిల్లా పొన్నాపురానికి చెందిన దాసరి పవన్ పెయింటింగ్ పనులు చేస్తూ జీవనం సాగించే వాడు. కళ్యాణదుర్గానికి ద్విచక్ర వాహనంలో లిఫ్ట్ అడిగి, వెళ్తుండగా వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన పడ్డాడు. అదే సమయంలో అరటితోటకు ఎగసిపడిన మంటలు పవన్ చుట్టూ వ్యాపించి, తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని 108 వాహనంలో మెరుగైన చికిత్స కోసం అనంతపురం ఆస్పత్రికి తీసుకెళ్లారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శివ తెలిపారు.

75 మంది వలంటీర్లు రాజీనామా

శెట్టూరు: మండలంలో 75 మంది గ్రామ వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ నరసింహమూర్తికి వలంటీర్లు రాజీనామా లేఖలను సమర్పించారు. శెట్టూరు- 10, బచ్చేహళ్లి- 13, పెరుగుపాళ్యం- 13, ములకలేడు- 8, తిప్పనపల్లి-7, యాటకల్లు - 8, కైరేవు -7, కనుకూరు-4 గ్రామ సచివాలయాల వలంటీర్లు రాజీనామా చేశారు.

కంబదూరు: మండలంలోని 1,2,3,4 సచివాలయాల పరిధిలో 40 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు.

కళ్యాణదుర్గం రూరల్: కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3,4,5,6,8,16,17 వార్డులు, పాలవాయి, గరుడాపురం సచివాలయాల వలంటీర్లు 79 మంది శుక్రవారం రాజీనామా చేశారు.

సంగమేశ్వరుడి బ్రహ్మోత్సవాలు

కూడేరు: కూడేరులోని శివపార్వతుల స్వయంభు జోడు లింగాల సంగమేశ్వరుడి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. శుక్రవారం రాత్రి 8 గంటలకు పార్వతీ పరమేశ్వరులను వ్యాఘ్ర వాహనం వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమం ఈడిగ సంఘం ఆధ్వర్యంలో సాగింది.

శేషవాహనంపై జంబుకేశ్వరుడి దర్శనం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని కోటలో వెలసిన శ్రీస్వయంభూ జంబుకేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి స్వామి వారు శేషవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం సాయంత్రం స్వామి వారి శేషవాహనం కోట వీధుల మీదుగా వినాయక సర్కిల్, బళ్లారి రోడ్డు మీదుగా బొడ్డురాయి వరకు ఊరేగించారు.

ఏకాదశి పూజలు

బొమ్మనహళ్: ప్రసిద్ధి చెందిన ఉంతకల్లు రుక్మిణీ పాండురంగస్వామికి శుక్రవారం ఏకాదశి పూజలు వైభవంగా జరిగాయి. ఉదయం 6 గంటలకు ప్రత్యేక జలంతో స్వామికి వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అభిషేకం నిర్వహించారు.

వడదెబ్బ ప్రాణాంతకం

కూడేరు: వడదెబ్బకు గురైనప్పుడు ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని వైద్యాధికారిణి సౌమ్యారెడ్డి అన్నారు. శుక్రవారం పీహెచ్‌సీలో వడదెబ్బ బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సూపర్ వైజర్లు రవీంద్ర, యశోద, ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, ఎంఎల్‌హెచ్‌పీలు శిరీనా, లోకేశ్వరి, జయమ్మ, చంద్రకళ, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.